# విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

ఆదివారం | 23 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 7



## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# పటిష్ఠ చర్యలు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి )*

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల

మిగతా 2 లో...

# మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులు పై కేసు నమోదు, అరెస్టు



### సోషల్ మీడియా వదంతుల ను, పుకార్లను వ్యాప్తి చేసే వారి పై చట్టపరమైన చర్యలు

### సకాలంలో స్పందించిన జిల్లా ఇన్చార్జి ఎస్పి జిల్లా పోలీసు యంత్రాంగం

### శాంతి భద్రతలకు విఘాతం క ల్పించే వారిపై ప్రత్యేక నిఘా

### జిల్లా ఇన్చార్జి ఎస్పి జానకి షర్మిల ఐపీఎస్

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)*

ఓ మైనర్ బాలికపై అత్యాచా రం చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు జిల్లా ఇన్చార్జి ఎస్పి జానకి షర్మి ల తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా లో మైనర్ బాలికపై అత్యాచా ర ఘటనలో జిల్లా ఇన్చార్జి ఎ స్పి నేతృత్వంలో తగిన సూచ నలతో జిల్లా పోలీసు యంత్రాం గం సత్వరమే స్పందించి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించకుండా నిందితులను సకాలంలో అరెస్టు చేసి న్యా యస్థానం

మిగతా 2 లో...

# సిరికొండ డిప్యూటీ రేంజ్ అధికారి సస్పెన్షన్

### పట్టుబడిన కలప తిరిగి అక్రమార్కులకు అప్పగింత

### కవ్వాల్ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో అనుమతులు లేకుండా బావుల తవ్వకాలు

### పోడు భూముల రైతుల నుంచి పెద్ద మొత్తంలో వసూలు

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)*

సిరిచెల్మ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలోని సిరికొండ డిప్యూ టీ రేంజ్ అధికారి గీరయ్య పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఆయన గత కొం త కాలం నుంచి అనేక అవినీ తి ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు. సిరిచెల్మ టైగర్ జోన్ పరిధిలోని సిరికొండలో ఇటీవ ల అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమ కలప దుంగలను గత కొన్ని రోజుల క్రితం

మిగతా 2 లో...



# సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)*




రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూ ఆర్ టి సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ గారు హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....

మిగతా 2 లో...

## విద్యుత్ వినియోగదారుల స మస్యలు సత్వరమే పరిష్క రించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)*

విద్యుత్ వినియోగదారుల స మస్యలను సత్వరం పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించా రు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యుత్, ము న్సి పల్, వైద్య, మిషన్ భగీరథ, ఇతర శాఖల అధికారులతో స మీక్ష సమావేశం నిర్వహించి స మస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకొని సం బంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.మెడికల్ కాలేజీ, రిమ్స్, సూపర్ స్పెషాలి టీ ఆసుపత్రి, ఉట్నూర్ కమ్యూ నిటీ ఆరోగ్య కేంద్రంలోని డిజి సెట్స్ రిపేర్ చేయించి ఆటో మె టిక్ గా స్టార్ట్ అయ్యేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని అధికారు లకు సూచించారు. మిషన్ భ గీరథ, వాటర్ గ్రిడ్ అధికారుల తో మాట్లాడుతూ ఇచ్చోడ, బజార్హత్నూర్, గుడిహత్నూర్, ఆ దిలాబాద్ రురల్, ఇంద్రవెల్లి, సి రికొండ, ఉట్నూర్ ఏరియాలు రెడ్ జోన్ లో వున్నాయి. ఇక్క డ నివసించే కోలామ్స్, గోండ్స్, ఆదివాసీలకు నీటి సమస్య త లెత్తకుండా చర్యలు తెలుకోవాలన్నారు. కరెంటు అధికారుల తో ఆదిలాబాద్ రురల్, ఇచ్చో డ,డబుల్ డెడికేటెడ్ లైన్ త్వ రగా కంప్లీట్ చేయాలన్నారు. ఇప్పటికే బజార్ హత్నూర్ లో ని భూతాయి–కే లో ఏడు డ్యా మేజ్ పోలీస్ కంప్లేంట్ చేయ డం జరిగిందని తెలిపారు. ఇ చ్చోడ ఉప కేంద్రంలో సపరేట్ గా విసిబి ఛార్జ్ చేసి ఇండస్ట్రియల్ ఫీడెర్ అంతరాయం లే కుండా విద్యుత్ సరఫరా చేయ డం జరుగుతుందన్నారు. రిజ ర్వు ఫారెస్ట్ , టైగర్ రిజర్వు ఫా రెస్ట్ ఏరియాలో హౌస్ హోల్డ్స్, అగ్రికల్చరల్ సప్లై రిలీజ్ చేయ డానికి హాబిటేషన్ల ను గుర్తించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చే సుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడా లని సూచించారు. బజార్ హ త్నూర్, గోవిందపూర్ హాబిటేష న్, ఇంద్రవెల్లిలో గాటిపల్లి, భీం పూర్, చిమన్ గుడ, వాయిపే ట్, రిమ్మ–కే, జండగూడ, బుర్సి గుట్ట, ఉట్నూర్ లో సోనేరావు గూడ, ఘనపూర్, కొలాంగూ డ, చెరుగుద, ధర్మాజిపేట్ , ఎర్రగుట్ట, ఒంటిమిట్ట, హీరాపూ ర్–జె. నార్నూర్ లో కైలాష్ నగ ర్, రజోబా తండా,భీంపూర్ లో గోవిందపూర్ తండా, ఆదిలా బాద్ రూరల్ లో మంగ్లీ, బు ర్కి, పోతగూడ ప్రజలు ఆఫ్ గ్రిడ్ కాకుండా ఆన్ గ్రిడ్ సప్లై ఆరెంజ్ చేయాలని సూచించా రు.సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో ఇంద్రవెల్లి పవర్ ట్రాన్స్ పార్మర్స్ ఉట్నూర్ ,నేరడిగొండలో అడిషనల్. 3.15 ఎంవిఏ పిటిఆర్ ను బోథ్ లో అడిషనల్ . 5 ఎం వి ఏ ఛార్జ్ చేయడం జరిగింద ని, దస్నాపూర్ లో అడిషనల్. 5 ఎం వి ఏ ను ఈ నెల (రేపు) 23 న ఛార్జ్ చేస్తున్నామని తెలి పారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో 82 డిటిఆర్ ఎస్ ఛార్జ్ చే యడం జరిగిందని, ఇంకా 188 డిటిఆర్ ఎస్ ఎస్టిమేట్స్ మం జూరు అయ్యాయి. వచ్చే మా ర్చి 15 లోగా పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు.సమ్మర్ యాక్షన్ ప్లాన్ భాగంగా ఆల్టర్నే ట్ సప్లై కోసం విద్యుత్ ఉప కేంద్రాల మధ్య ఇంటెర్లింకింగ్ లైన్ల పనులు 6 చోట్ల మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ భాగంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, అంత రాయాలు తగ్గించాలన్నారు. ఫెయిల్ (పాడైన) నియంత్రికల్ని వెంటనె మార్చాలన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శా ఖ ఎస్.ఈ. చౌహన్, జిల్లా వై ద్యారోగ్య శాఖ అధికారి నరేం దర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మున్సిపల్ క మీ షనర్ రాజు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్, సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగం పై అవగాహన పెంపొందించడానికి ఆర్డిఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్ ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీం, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్

(మొదటి పేజీ తరువాయి...)






.స్పెషల్ పార్టీ, క్యూఆర్టి పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

## సిరికొండ డిప్యూటీ రేంజ్ అధికారి సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి...)

డిప్యూటీ రేంజ్ అధికారి గీరయ్య ఆధ్వ ర్యంలో టైగర్ జోన్ అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ప ట్టుకున్న ఈ టేకు కలప దుంగ లను తిరిగి అక్రమార్కులకే అప్పగించారు. వీటిని అటవీ శాఖకు ఏమాత్రం అప్పగించ లే కపోయారు. కనీసం వివరాల ను రిజిస్టర్ లో కూడా ఏమా త్రం నమోదు చేయలేక పోయా రు. వివరాలన్నీ దాచి పెట్టారు. దీనిలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనే ఆరో పణలు వెల్లువెత్తాయి. దీనిపై బాసర జోన్ సిసిఎఫ్ శర్వానం ద్ ఆధ్వర్యంలో గత వారం రోజుల క్రితం సమగ్ర విచారణ జరిపారు. సదరు అధికారి టైగ ర్ జోన్ రేంజ్ లోని అవినీతికి పాల్పడుతున్నట్లు, కలప స్మగ్ల ర్లతో కుమ్మక్కు అయి కలప అక్రమ రవాణాకు సహకరిస్తు న్నారని, సిరిచెల్మ అటవీ ప్రాం తంలో పోడు భూముల రైతుల నుంచి పెద్ద మొత్తంలో మా మూళ్లు తీసుకున్నారని, ప్రభు త్వం నుండి ఎలాంటి అను మ తులు లేకుండా పోడు భూము ల్లో సేద్యపు భావులను తవ్విం చినట్లు తదితర ఆరోపణలు ఆ అధికారిపై ఉన్నాయి. ఈ ఆరోపణలపై క్షేత్రస్థాయిలో వి చారణ జరిపిన ఉన్నతాధికా రులు ఆ అధికారి గీరయ్య ని బాసర జోన్ సిసి ఎఫ్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశా రు.

## మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి...)





ముందు హాజరు పరి చి జిల్లా జైలుకు పంపడం జరి గిందని అన్నారు. ఈ ఘటన వివరాలు తెలుసుకున్న జిల్లా ఇన్చార్జి ఎస్పి జానకి శర్మిల హుటాహుటిన శుక్రవారం రాత్రి రిమ్స్ ఆసుపత్రి కి చేరుకుని సంబధిత అధికారులకు సూ చనలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి ఎస్పీ జానకి షర్మి ల ఐపీ ఎస్ గత రాత్రి ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న బా ధితు రాలని సంఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ఎస్పీ జానకి శర్మిలమాట్లాడుతూ ప్రజలందరూ సంయమనం పా టించాలని, సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టేలా వ్య వహరించే వదంతులను, పుకా ర్లను నమ్మవద్దని, అదేవిధంగా వాటిని సృష్టించి వ్యాప్తి చేసేవా రిని గుర్తించి చట్టపరమైన చ ర్యలు తీసుకొని కేసులు నమోదు చేయ బడతాయని హెచ్చరించారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని తెలియ జేస్తూ తప్పుచేసిన వారిపై కఠి న చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.నిందితులైన ఇం గోలే అనిల్, ఇంగోలే గంగాధర్, దుప్పాత్రే సుష్మ, లను సెక్షన్ 127(2), 70(2), 109(i) 351 (3) r/w 49 BN S 2023, se c 5(g) r/w 6 of పోక్సోయా క్ట్ 2012 తో క్రైమ్ నెంబర్ 42/ 2025 తో కేసునమోదు చేయ డం జరిగిందని తెలిపారు. ఎ లాంటి సందేహం లేకుండా, ని ష్పక్షపాతంగా దర్యాప్తు కొనసా గుతుందని తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఈ సందర్భంలో ఎవరు గుమికూడి ఉండకుండా, సభలు, సమావేశాలు నిర్వహించ కుండా ఉండాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకో బ డతాయనితెలిపారు.నియమ నిబంధనలు ఉల్లంఘించి న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని తెలియ జేశారు. పట్టణంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా గస్తీ, పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరి గిందని తెలిపారు. గత రాత్రి జిల్లా ఇన్చార్జి ఎస్పీ తోపాటు గా ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డి ఎ స్పి పో తారం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటు సరిపోదు పసుపుకు మద్దతు ధర ప్రకటించాలి

**రైతులు పసుపు ధరపై ఎన్నో ఆశలు**

**అన్నదాతలను ఆదుకునే నాథుడే లేడా?**

**మనందరికీ అన్నం పెట్టి అన్నదాత కండ్లు కన్నీళ్లు**

**పసుపు బోర్డు పై ఎన్నో ఆశలు పెట్టుకొని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల రైతులు అధిక మొత్తంలో పసుపు పంటను సాగు చేశారు**

**అన్నదాతకు ఎలాంటి రాజకీయ అండ దండాలు లేవని... కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులకు అన్నదాతలు గుర్తొస్తారని మోసరికి కన్నీళ్లు కారుస్తారని రైతుల ఆవేదన**

**క్వింటాలు పసుపు రూ 15 వేల మద్దతు ధర ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ... ధర మాత్రం లేదు**

*మామడ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*





పసుపు బోర్డు ఏర్పాటు కావడంతో పసుపు పంటకు మంచి ధర పలుకుతుందని రైతులు ఆశలు పెంచుకుంటున్నారు. రెండు దశబ్దాలుగా దిసుపు బోర్డు కోసం రైతులు అనేక ఉద్యమా లు చేపట్టారు. ఎట్టకేలకు ఇటీవల నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు పసుపు పంటకు మద్దతు ధర క్వింటాలుకు రూ.15 వేలు దక్కుతుందని ప్రస్తుతం అన్నదాతలు ఆశిస్తున్నారు. గతంలో పసుపు వంటకు ధర దేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతేడాది పంటకు మంచి ధర దక్కడంతో ప్రస్తుత సంవత్సరం అధికంగా సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 33 వేల ఎకరాల్లో పసుపు సాగు చేశారు. ప్రస్తుతం పసు పు తవ్వకాలు జోరందుకున్నాయి. కొందరు రైతులు ఇదివరకే పసుపు పంటను మార్కెట్కు తరలించారు. క్వింటాలకు రూ.11వేల నుంచి రూ. 12వేల వరకు మార్కెట్లో ధర పలుకుతోంది. రానున్న రోజుల్లో పంటకు మరింత ధర పెరిగే అవకాశం ఉం దని రైతులు అనుకుంటున్నారు. క్విం టాలుకు రూ.15 పైనే ధర దక్కుతుందని ఆశిస్తున్నారు. ప్రస్తుతం పసుపు బోర్డు ఏర్పడటంతో ధరపై ఎలాంటటి ప్రభావం లేదంటున్నారు.

# దివ్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



*నార్నూర్. ప్రజాజ్యోతి. 22 ఫిబ్రవరి:*

నార్నూర్ యందు దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రాథోడ్ హీరా నాయక్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు అనంతరం ధారావత్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ యువకులు చదువుతూ పాటు క్రీడలో కూడా రాణించాలని తెలియపరుస్తూ ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని తెలపడం జరిగింది. యువకులు మానసికంగా దృఢంగా ఉండాలంటే శారీరకంగా దృఢంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని యువకులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని తెలుపుతూ యువకులు క్రీడల్లో కూడా రాణించి మన నార్నూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది. క్రికెట్ నిర్వాహకులు ధారావత్ ప్రవీణ్ నాయక్ శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఉత్తం రాథోడ్, దేవి దాస్ పవర్ .దత్తారాం,సురేష్ ఆడే, బ్రిజి లాల్ , జాక్రుల్లా ఖాన్, దేవరావు లోకండే, దాదే అలీ, సికిందర్, బిక్కు , సిద్దు శ్రావణ్ గ్రామ ప్రజలు నార్నూర్ మండల ప్రజలు.యువకులు మరియు దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో లో ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని కోరుతూ పో న్కల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మావడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు**



*మామడ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*

ఈరోజు మామడ మండలం పోన్కల్ కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల భాగంలో....



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి గారు, ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి గారు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చెప్పడం జరిగింది ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు, ఉద్యోగాలకు నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వడం, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని, నిరుద్యోగు లకు త్వరలోనే శుభవార్త వింటారని,అన్వేష్ రెడ్డి గారు , అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఏఎంసీ చైర్మన్ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి మంగు లింగన్న , యాదవ్, రెడ్డి నర్సారెడ్డి, సంతోష్, గంగారెడ్డి లింగారెడ్డి శేఖర్, లింగన్న, బాపయ్య, పడాల శ్రీనివాస్, వకీల్, తిరుమల్, కరుణాకర్ రెడ్డి, భోజన్న,బెజ్జంకి రాజు, సాయి కిరణ్, చింటూ, భీమ్సేన్, గంగన్న, సుదర్శన్, మధుకర్, చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజనీతి శాస్త్రంలో గోవర్ధన్ కు డాక్టరేట్

**గోవర్ధన్ ను అభినందించిన నిర్మల్ SBI లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కిషన్ జి**

*మామడ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి*



ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర లెక్చర్ గా పనిచేస్తున్న కొండగోవ ర్ధన్ బుధవారం డాక్టరేట్ పట్టా పొందారు. రాజనీతి శాస్త్రంలో పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ ఆఫ్ గ్రాస్ రూట్ ఇన్ అదిలాబాద్ డిస్టిక్ అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ నాయుడు అశోక్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. నేరడిగొండ మండలంలోని మారుమూల గ్రామం గుత్పల నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న ఆయనకు నిర్మల్ SBI లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కిషన్ జి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

# అభ్యర్థుల కాల్స్ తో చిరాకు పడుతున్న పట్టబద్రులు

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు పదేపదే కాల్స్**

**లేచిన కాడి నుంచెల్లి రాత్రి పడుకునే దాకా పదేపదే వాయిస్ కాల్స్, మెసేజులు**

**ప్రైవేటు వ్యక్తులకు ఫోన్ నెంబర్ వెళ్లడం పై గ్రాడ్యుయేటర్ల ఆందోళన**

**పోలింగ్ తేదీ దగ్గర పడడంతో స్పీడ్ పెంచిన అభ్యర్థులు**

*మామడ జనవరి 22 (ప్రజా జ్యోతి)*

"హలో నేను మీ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు నాకే వేయండి.బ్యాలెట్ పేపర్లో నా నంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి" అంటూ రోజూ ఉదయం నుంచి రాత్రి దాకా పదుల సంఖ్యలో గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లకు కాల్స్, మెసేజ్ లు వస్తున్నాయి. దీంతో పోటీ చేసిన అభ్యర్థుల నుంచి వచ్చే కాల్స్ లిఫ్ట్ చేయలేక ఓటర్లకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఏ అభ్యర్థికి ఫోన్ నంబర్ ఇవ్వలేదని.. ఇలా కాల్స్ చేయడం ఏంటని పలువురు ఓటర్లు ప్రశ్నిస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**సోషల్ మీడియాపై ఎక్కువగా ఫోకస్**

ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రచారానికి మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. ప్రధానంగా సోషల్ మీడియాలో క్యాంపెయిన్ పై ఫోకస్ పెట్టారు. అభ్యర్థుల నుంచి ఓటర్లకు వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ ద్వారానే కాకుండా నేరుగా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఇలా వస్తుండటంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే కాల్స్, మెసేజ్ ల్లో ఏవైనా ఇంపార్టెంట్ అనుకొని లిఫ్ట్ చేస్తుండడంతో సరిగా పనులు చేసుకోలేకపోతున్నామని, చిరాకు ఉ వస్తుందని పలువురు ఓటర్లు చెబుతున్నారు.

**గోప్యంగా ఉంచాల్సింది పోయి..**

ఓటర్లు విద్యావంతులే అయినా వారి అనుమతి లేకుండానే ప్రైవేట్ వ్యక్తులకు ఫోన్ నంబర్లు వెళ్లడంతో ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 3.59 లక్షల మంది గ్రాడ్యుయేట్, 28 వేల మంది టీచర్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు సమయంలో ఫోన్ నంబర్లను ఎలక్షన్ వెబ్ సైట్ తో పాటు ఆఫ్ లైన్ లో మాన్యువల్ గా ఇచ్చారు. అయితే.. అధికారికంగా నంబర్ గోప్యంగా ఉంచాలి. కాగా.. ప్రైవేట్ వ్యక్తుల చేతికి ఎలా వెళ్లాయనే సందేహం వస్తుంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్ల వివరాలు తెలుకునేందుకు అక్రమంగా కొనుగోలు చేసి ఉండొచ్చని పేర్కొంటున్నారు.

**ఫోన్ నంబర్ మిస్ యూజ్పై ఆందోళన**

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం లక్షలాది మంది ఓటర్ల ఫోన్ నంబర్లు ప్రైవేట్ వ్యక్తుల



చేతుల్లోకి వెళ్లడంతో ఎక్కడ దుర్వినియోగమవుతా యోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా వివిధ వ్యాపార ప్రకటనలు, ఇతరత్రా అవసరాల కోసం వాడుకునే అవకాశం లేకపోలేదనే అనుమానిస్తున్నారు. ఫోన్ కాల్స్ చేసి సైబర్ నేరాలకు పాల్పడే చాన్స్ ఉండొచ్చనే భయందోళనలో పడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచార కాల్స్ కొందరు ఓటర్లు బ్లాక్ చేస్తున్నప్పటికీ వేర్వేరు నంబర్లతో పదే పదే కాల్స్ వస్తుండడంతో లిఫ్ట్ చేయకపోవడమే మంచిదని కూడా వదిలేసున్నారు.

## విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించాలి



*నార్నూర్. ప్రజాజ్యోతి 22 ఫిబ్రవరి:*

విద్యార్థుల్లో ఆంగ్ల భాష భయాన్ని పారతోలే ప్రయత్నంలో భాగంగా. యంగ్ ఒరియేటర్ క్లబ్ షోకేస్ కార్యక్రమాన్ని ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిని ఖుష్బూ గుప్తా ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో స్వయంగా విద్యార్థులతో కళ కృత్యా తయారు చేయించి విద్యార్థులతో ప్రదర్శించే విధంగా ప్రోత్సహించడం యంగ్ ఓరియేటర్ క్లబ్ షోకేస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని హెచ్ ఎస్ తడిహత్నూర్ పాఠశాల ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుడు ఏ కవన కోకిల బంకట్ లాల్ అన్నారు. శనివారం నార్నూర్ మండలంలోని తాడేహత్నూర్ గ్రామపంచాయతీ ప్రభుత్వ ఉన్నత ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ విద్యార్థులు ఆంగ్ల భాషలో తడపడకుండా భాష పై పట్టు పెంచే విధంగా విద్యార్థులు తయారు చేయడం జరుగుతుందని అన్నారు.యంగ్ ఒరియేటర్ క్లబ్ ద్వారా విద్యార్థులకు భాష పై అవగాహన కలుగుతుందని అదేవిధంగా విద్యార్థులు సమాజంలో ఏ పరిస్థితుల్లోనైనా ఆంగ్ల భాష మాట్లాడడానికి వెనకడుగు వేయరని వారిపై వారికి ఒక నమ్మకాన్ని పెంచే విధంగా యంగ్ ఓరేటర్స్ క్లబ్ షోకేస్ ద్వారా విద్యార్థులకు సహాయపడుతూ కావాల్సిన రీతిలో వారికి అవగాహన కల్పించడమే వారి యొక్క ఉద్దేశమని తెలిపారు ఈ సందర్భంగా అని రకరాలుగా సహకరిస్తున్న యంగ్ ఒరియటర్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ బలిరాం మాట్లాడుతూ యంగ్ ఒరియటర్ క్లబ్ షోకేస్ ద్వార విద్యార్థుల్లో ఆంగ్ల భాషా పై పట్టు సాధించే దిశగా అంగ్ల ఉపాద్యాయులు బంకట్ లాల్, వసంత్ కొంత మార్పును తీసుకువస్తున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో జాదవ్ పరశురామ్, పవార్ బలరాం, రాథోడ్ రవీందర్ పీడీ, కొడిపాక సతీష్, జాదవ్ దీప్ సింగ్, జాదవ్ రాజేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఆదిలాబాద్ లో సేవా లాల్ జయంతి ఉత్సవాలు

### విద్యాసంస్థలకు సెలవు

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)*

బంజారాల ఆరాధ్య గురువు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని రేపు 24 న (సోమవారం) ఆదిలాబాద్ పట్టణంలోని రాంలీలా మైదాన్ లో జయంతి వేడుకలు నిర్వ హించనున్నారు. ఈ సందర్భం గా జిల్లాలో ని ప్రభుత్వ, ప్రైవే టు విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ శుక్రవారం జిల్లా కలె క్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జా రీ చేశారు. రెండవ శనివారం ఎప్రిల్ 12 న వ ర్కింగ్ డే గా ప్రకటించారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*

మండలం లోని బాబాపూర్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శివరాత్రి నవరాత్రులలో భాగంగా శనివారం రోజున జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరి గాయి. స్వామివారి రథోత్సవం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివ పార్వతుల కళ్యాణాన్ని తిలకించి అన్న ప్రసాదాలను అందుకున్నారు. నాయకులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచులు లింగ గౌడ్, మేకల రాజేందర్, తునికి నారాయణ , సమ్మెట రవి, సిరిపురం నాగేష్, అస్గర్, ముద్రపోయిన వినేష్, సుంకరి గంగయ్య, గ్రామస్తులు, వి డి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికారులు అవగాహన కలిగి ఉండాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)*





ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా తమ విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శనివారం కలెక్టరే ట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించబోవు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల ముం దు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలిం గ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫారములతో నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మా ట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సా యంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 46 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, వీల్ చైర్లు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేం ద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు . ఎన్నికల రోజు ముందు, ఉదయమే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని తీ సుకొని, తమకు ఇచ్చిన సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరి చేసుకోవాలి అన్నారు. తమకు అందజేసిన ఎన్నికల పేపర్ సామాగ్రిలో ముద్రణ లో పంఉన్నా, చిరిగిపోయిట్లు ఉన్న వాటి ని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫారాలలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ సమావేశంలో మాస్టర్ ట్రెయినర్లు రవి, లింబాద్రి లు, ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గురువు జ్ఞాపకాల యాదిలో...

## గురువు జ్ఞాపకార్థం విద్యార్థులకి పరీక్ష ప్యాడ్ల అందజేత

*బోథ్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*



అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గణిత వేత్త ఉపాధ్యాయుడు ధర్మేందర్ సింగ్ జ్ఞాపకార్థం శనివారం ఖాల్సా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకి పరీక్షలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులకి చేదోడు వాదోడుగా ఉండాలి అనే ఉద్దేశంతో పరీక్ష ప్యాడ్ లను అందించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అందించాలి అని బృహత్కార్యం ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా చే ప్రారంభించారు. అదిలాబాద్ జిల్లాలోని బోథ్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ధన్నూరు బి సోనాల మండల కేంద్రములో ని 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలి, మానసిక ఒత్తిడి నుండి ఏ విధంగా దూరంగా ఉండాలి, ఎలా చదవాలి ,ఏకాగ్రత ను పెంపొందించుకునే విధానం గురించి అవగాహనను కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సేవాసింగ్ మాట్లాడుతూ పరీక్షల మెలుకువలు ,రాసే విధానము,ఆరోగ్యంగా ఉంటూ పరీక్షలకి ఎలా సిద్ధము అవ్వాలి అనే దాని గురించి విద్యార్థులకి వివరించారు. ఈ క్రమంలో బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పరీక్షల సమయం ,విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలి అని మానసిక ఒత్తిడి దూరం అయ్యేలా అను నిత్యం ద్యానం తప్పని సరిగా చేయాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ పరీక్షల్లో రాణించాలి అని ఒక అధ్యాపకుడి జ్ఞాపకార్థం విద్యార్థులకి పరీక్ష ప్యాడ్ అందించడం గొప్ప విషయం అని హర్షాన్ని వ్యక్తం చేశారు.అలాగే ధర్మేందర్ సింగ్ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు అని గురువుని గుర్తు చేసుకున్నారు.కార్యక్రమ అనంతరం విద్యార్థులకి పరీక్ష ప్యాడ్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సోనాల తహసిల్దార్ మల్లేష్,ఎంపీడీవో రాజేశ్వర్, జిల్లా పరిషత్ పాఠశాల సోనాల ప్రధానోపాధ్యాయులు సచిన్ దేశ్ ముఖ్,ఉపాధ్యాయులు ఓస శ్రీనివాస్, నర్సయ్య, ఖాల్సా ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు సోహన్ సింగ్,పురుషోత్తం, పూర్వ విద్యార్థులు తుల అజయ్, మునిగెల శ్రీధర్,చెట్లపెల్లి సుధీర్,గ్రామస్తులు బోరే రవీందర్, కచ్చకాయల హరీష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

*లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*

త్వరలో వచ్చే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరచిన అభ్యర్థి అంజు రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యతగా భారీ ఓట్లతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ నిర్మల్ జిల్లా ప్రభార నారాయణరెడ్డి అన్నారు. శనివారం రోజున లక్ష్మణచంద మండల కేంద్రంలో ఉన్న ఎస్ వి జి డిగ్రీ కళాశాల పట్టభద్రులను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుడ్ల రంజిత్, మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, వడ్యాల్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, నాయకులు నాయకులు పోశెట్టి, ఓసరాజు, సురేష్, లక్ష్మణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రేరణ కల్పించిన సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు

*వాంకిడి,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*





కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి మండలం విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని చదవాలని సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు జాడి.అన్న రావు,ఆనంద్ రావు,డోంగ్రి.ప్రవీణ్ కుమా ర్ సూచించారు.శనివారం ఉదయం ఎస్సీ & బీసీ సంక్షేమ బాలుర వసతి గృ హాన్ని సందర్శించి విద్యార్థులకుప్రేరణ , సూచనలు సూచించడం జరిగింది. మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయం విడనాడి,పరీక్షలంటే భ యం, ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. జీవితంలో ఏ ది సాధించాలన్నా చదువు తప్పనిసరని,విద్యార్థులు ఆత్మన్యూనత భావాన్ని విడనాడి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో , హాస్టల్స్ ల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మెప్మాలో.....మెక్కుడేనా...?

**నిజాలు బయటకొస్తే నిందలేం దుకు .... ?**

**కిందిస్థాయి సిబ్బందిపై దూకు డేందుకు .....?**

**కాపాడటానికి తహ తహ లా డు తున్న అర్పిల యూనియన్ నాయకులు ....!**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)

నిజాలు బయటకు వస్తే నింద లు వేస్తున్నారు. కింది స్థాయి సిబ్బంది పై దూకుడు పెంచా రు. అవినీతి అక్రమా ర్కులను కాపాడటానికి ఆర్పీల యూ ని యన్ నాయకులు తహ తహ లాడు తున్నారు.జగమెరిగిన బ్రాహ్మణుడికి జంజరంఎందు కు ...? అవినీతి పరు డనితెలి సినవారిని కాపాడుడేందుకు ? ఆదిలాబాద్ మెప్మా లో జరుగు తు న్న అవినీతి పై చర్చ పెడితే నూటికి 80 శాతం మంది వాస్త వమే అంటూ ముక్కున వెలే సు కుంటారు. ఒకే ఒక్క చిన్న తప్పిదం. అసలు వ్యవహారా లు సంఘాలకు సమాఖ్యలకు తెలియనీ యకుండా అర్పిలు కలెక్షన్ చేయడం. అర్పిల చేతి లో పదాదికారులు కీలు బోమ్మ ల్లా వ్యవహరించడం వలన సి బ్బంది ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా కొనసా గుతుంది. నిధులు ఎక్కడి నుం డి వస్తున్నాయి. ఎటు పోతు న్నాయి. అన్న వ్యవహారం పట్టణ స్థాయిలో ముగ్గురి మధ్యే ఉం టుంది. ఇట్టి విషయాలు బయటకు పొక్కవు. ఎందుకం టే అసలు ఏమి జరుగుతుంది. అనేది కార్యవర్గ సభ్యు లకు తెలియనీయరు. సమావేశం లో పెద్దగా చర్చలు ఉండవు. ఎదో మొక్కు బడిగా సమావేశా లు చేయడం, ముగించేయడం అలవాటు పడ్డ వారి కి అసలు నిజాలు చెప్పే అలవాటు లే ద నిపిస్తోంది. ఆదిలాబాద్ పట్ట ణం లోని కనీసం 80 నుండి 85 సమాఖ్య లు పని చేస్తున్నాయి. ఎక్కడ ఏమి జ రుగుతుందనేది ఎవరికీ తెలియని ర హస్యం. టి ఎల్.ఎఫ్ వ్యవహారాలు మొత్తం పట్టణ సమన్వయకర్త చూసు కోవాలి. కాని ఇక్కడ ఆదిలా బాద్ లో డిఫరెంట్ వారిని డ మ్మి చేసి అన్నిం టా తానేఉండా లనే పెత్తనం కొనసాగి స్తున్నా రు. "ప్రజా జ్యోతి " దినపత్రిక వాస్తవాలను ప్రచురిస్తే అంత ఆవేశం ఎందుకు. తప్పే చేయ నపుడు విచా రణ కి భయప డడం ఎందుకు. విచా రణ జరు గు తదేమోనన్న భయంతో ముందుగానే కొందరు అర్పి ల ను పోగేసుకొని వారి ద్వారా జి ల్లా స్థాయి అధికారులను కల వడం ఎంతవరకు కరెక్ట్. అస లు తప్పు చేయని వ్యక్తులు ఇ తరుల పై నిందలు వేయరు. నింది స్తున్నారు అంటే అందు లో మరింత నిజం ఉందని భా విస్తరనే కనీస ఆలో చన కుడా లేదనిపిస్తోంది. ఇలా ప్రతి ఒక్క రిని అనుమానిస్తూ కింది స్థా యి సిబ్బంది చిందులు వేయ డం సరికా దనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక విషయం బయటకు వచ్చి రోజు కో కహాని రావడం తో డి.ఎం.సి. కిం ది స్థా యి సిబ్బంది టార్గెట్ చేయడం మొదలు పెట్టినట్టు తెలుస్తోం ది. కొంత మంది అర్పిల పై రు సరుస లాడటం చర్చకి దారి తీ స్తోంది. అస లు తప్పే చేయన ప్పుడు ఇతరులను నిందించ డం కాని, వారిని టార్గె ట్ చేసి మాట్లాడటం కాని సరైంది కాద నే భావన వ్యక్తమవుతోంది. ఉన్న అర్పి లలో కొందరు మహా నుభావులు ఉన్నారు. మరి కొంత మంది మేతక వైఖరి వా రు ఉన్నారు. ఇంకొంత మంది అయితే ఏకంగా రాజకీయం చేసేందుకు ఉత్సాహం చూపు తున్న ట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా " నిజం నిప్పు లాంటి ది " గుడ్డలో కట్టి అపుతా మ నుకోవడం మూర్ఖత్వం అనే భావా లను ఉన్నాయి. వీరి వ్య వహారం చూ స్తుంటే అరచేతిని అడ్డు పెట్టి సూర్య కిరణాలను ఆపడానికి ప్రయత్నిస్తు న్నట్టే ఉంది. ఆ అర్పి లకు ఎందు కం త ఉత్సాహం ... ? కొంత మం ది అర్పిలు ఈ వ్యవహారం లో మరింత ఉత్సాహం చూపుతు న్నారు. దండు పాలెం బాచ్ లో ఉన్న కొందరు రేపు వారెక్కడ బయట పడతారో అన్న భ యంతో మొసలి కన్నీరు కారు స్తున్నా రు. అసలు సంఘాలను ముంచే బ్యాచ్ అయితే ఈయ నకు చాల సాన్ని హిత్యం. అం దుకే నెమో ఆయన బాధ చూ డలేక కొందరు సి.ఓ. లు మరి కొందరు ఆపరేటర్లు అర్పిలను రెచ్చ గొట్టే పనిలో పడ్డట్టు తెసు స్తోంది. ఇక అందరు అర్పిలకు తెలిసిన నిజమే కాబట్టి అంద రు సపోర్ట్ చేయడానికి ముందు కు రారని భావించిన సిబ్బం ది యూనియన్ నాయకులను మ చ్చిక చేసుకొని వారి ద్వార కథ నడి పేందుకు సిద్ధం అవుతు న్నారు. ఎందుకంటే అందరు అర్పిలకు నిజ మేంటో తెలుసు. కావున అందరు రారు. కాబట్టి బ్యాచ్ లో ఉన్నా కొంత మంది ని అది నాయకులను మచ్చిక చేసుకుంటే తరువాత తతంగం అం తా వారే చూసుకుంటారు అనేది వీరి భావన. ఏది ఏమై నా నిజా నిజాలపై విచారణ జరిగితే గాని అసలు దోష లు బయటకు రారు. కావున జిల్లా యంత్రాంగం ఇట్టి విషయం లో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, సభ్యులు కోరుతున్నారు.

# యువతకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించేందుకే ఈ ఎల్ పి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)

యువతకు మై భారత్ ప్లాట్ ఫారమ్ ద్వారా ప్రభుత్వం పరి శ్రమలు మొదలైన వాటి గురించి ఆచరణాత్మక జ్ఞానాన్ని అం దిం చేందుకు ఎక్స్ పిరియన్షియ ల్ లెర్నింగ్ ప్రోగ్రాం (ఈ ఎల్ పి) ని ప్రారంభించిందని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా తెలిపారు. జిల్లా యువజన కమిటీ కోసం మై భారత్ పోర్టల్ లో ఎక్స్ పీరి యన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రాం (ఈ ఎల్ పి) సమన్వయం కో సం జిల్లా స్థాయి కమిటీని తో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమా వేశం నిర్వహిం చారు.శనివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో జిల్లా యువజన అధి కారి సుశీల్, సంబంధిత కమి టి సభ్యులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లా యువజ న అధి కారి, ఎన్ వై కె, భారత ప్రభుత్వ యువజన వ్యవహా రాల శాఖ, యువజన వ్యవహా రాలు, క్రీడల మంత్రిత్వ శాఖ యువతకు మై భారత్ ప్లాట్ ఫారమ్ ద్వారా ప్రభుత్వం, పరి శ్రమలు మొదలైన వాటి గు రించి ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిం చడానికి ఎక్స్ పీరియ న్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ (ఈ ఎల్ పి)ని ప్రారంభించిం దని తెలిపారు. మార్గదర్శకాల ప్ర కారం అనుభవ పూర్వక అ భ్యాస కార్యక్రమం (ఈఎల్ పి) తో సమన్వయం చేయడానికి వివిధ వాటాదారుల తో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చే యడం జరిగిందని, పై విష యాలను దృష్టిలో ఉంచుకుని, 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకు లలో లబ్దిదారులను గుర్తించేం దుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కింది అధికారులతో జిల్లా స్థా యి కమి టీని ఏర్పాటు చేసి నియమించడం జరిగిందనీ, ఇందులో జిల్లా యువజన అధి కారి, ఎన్ వై కె, ఆదిలాబాద్ సభ్య కార్యదర్శి, ఎన్ ఎస్ ఎస్ కన్వీనర్, జిల్లా వ్యవ సాయ అధికారి, జిల్లా ఉద్యాన అధి కారి, జనరల్ మేనేజర్ డిఐసి, రిమ్స్ డైరెక్టర్, నాబార్డ్ డీడీ ఎం, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్, డైరె క్టర్ కేవీకే, ఇంటర్మీడియెట్ అధి కారులు సభ్యులుగా ఉంటార ని, మై భారత్ ప్లాట్ ఫారమ్ లో సంభావ్య వాటా దారులను గు ర్తించడం, బోర్డింగ్ చేయడం , ప్రతిపాదిత ఈఎల్ పి ఎస్ గు రించి చర్చించడం , ఆమోదిం చడం కోసం పై కమిటీ బాధ్య త వహిస్తుందన్నారు. ఈ సంద ర్భంగా 15 నుండి 29 సంవత్స రాల మధ్య వయస్సు గల యువతకు అద్భు తమైన అవ కాశమన్నారు.మేరా యువ భా రత్ (ఎంవైభారత్) పోర్టల్ లో యువత నమోదు చేసుకోవాల ని, పోస్ట్ చేసిన తేదీ: 21 డిసెం బర్ 2023 ఢిల్లీ ద్వారాప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 అక్టోబర్ 31న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ లో దేశంలోని యు వత కోసం 'మేరా యువ భార త్ (నా భారత్)' వేదికను ప్రా రంభించారన్నారు. యువత అభివృద్ధి ,యువత నేతృత్వం లోని అభివృద్ధికి ఇది కీలకమై న, సాంకేతికత ఆధారిత వేది కగా భావించ బడిందని అన్నా రు. యువత తమ ఆకాంక్షల ను సాకారం చేసుకోవడంలో వారికి సాధికా రత కల్పించ డా నికి సమాన అవకాశాలను అందించడం , "విక్షిత్ భార త్" (అభివృద్ధి చెందిన భారత దేశం) సృష్టికి దోహదపడటం దీని ప్రధాన లక్ష్యం. దేశవ్యా ప్తంగా ఉన్న యువత మై భారత్ పోర్టల్ ( https://www. mybharat. gov.in/ ) లో న మోదు చేసుకునే విధంగా కమిటి అవగాహన కల్పించా లని ఆన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఎన్ వై కె సుశీల్, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఎన్ఎస్యూఐ కో ఆర్డినేటర్ గా సంజయ్



ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22(చెన్నూరు)

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్ఎస్యూ ఐ చెన్నూరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా చెన్నూరు పట్టణానికి చెందిన సంజయ్ ని నియమించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ ఎన్ఎస్యూఐ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపి, తనకు అప్పగించిన భాద్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవడానికి కృషి చేస్తానని సంజయ్ పేర్కొన్నాడు.

## రేపు ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం 24 వ తేదిన ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలె క్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల, ఉపా ద్యాయ ఎన్నికల సంద ర్భంగా జిల్లా అధికారులు ఎన్నికల వి ధులు నిర్వహించడం , ఎన్నిక లపై శిక్షణా తరగతులు ఇవ్వ నున్నందున సోమవారం నిర్వ హించే ప్రజావాణి ని రద్దు చేస్తు న్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు నివ్వాలి



లక్ష్మణచాంద, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ స్థానాలలో లో జరిగే ఎన్నిక ల్లోపట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్ట భద్రులు మద్దతు నిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి కోరారు. శనివారం రోజున లక్ష్మణ చాంద మండలంలోని ఎస్ వి జి సహకార డిగ్రీ కళాశాల, ద్రోణ పాఠశాల, వడ్యాల్, కనకాపూర్ గ్రామాల లో పర్యటించి పట్టభద్రులను కలిసారు. అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ బీం రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ కొంద్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ, కళాశాల కొట్టూరి నారాయణ, ప్రిన్సి పాల్ భోజన్న, కాంగ్రెస్ నాయకులు సిరిపురం నాగేష్, శేఖర్, సమ్మెట రవి, వినేశ్, అజ్గర్, గంగయ్య, సుభాష్, మనోజ్ యాదవ్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులోనే ఉంటా

**– యువత ఏ సమయంలోనైనా అన్నా అని పిలిస్తే అండగా నిలబడతా**

**–వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని పట్నపూర్ గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలి బాల్ క్రీడాపోటీల ను శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం యువకులతో కలిసి కాసేపు వాలీ బాల్ ఆడి యువతను ఆకట్టుకున్నారు. తధాంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని చైతన్య యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి పట్నాపూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఆటపోటీల వరకే గెలుపోటములు ఉండాలని అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా సాగిపోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, వైస్ ఎంపిపి స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుగుణ శంకర్ గార్లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అవగాహన



**సిర్పూర్(టి)ప్రజాజ్యోతో ఫిబ్రవరి**

23కొమ్ భీం జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఇందిరమ్మ పైలెట్ గ్రామ పంచాయతీ పరిధిలో గల మేడిపల్లి ,రావాన్పల్లి, లింబుగూడ లోని గ్రామస్థులకు శనివారం ఎంపీడీవో సత్యనారాయణ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాతణం పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మార్చ్ నెల 15 తేదివరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినవారు ప్రతి ఒక్కరూ బెస్మెంట్ వరకు పనులు పూర్తి చేయలని కోరారు. ఇట్టి సమావేశంలో డి.వై.ఇ.ఇ (హెచ్) వేణుగోపాల రెడ్డి ఎంపీడీవో సత్యనారాయణ ఏ.ఇ.ఇ (హెచ్) సజీయొద్దీన్, మరియు రాహూల్,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే వేలాల జాతర కు సంబంధించిన ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.,, పోలీస్ అధికారులతో కలిసి వేలాల గుట్టపైన మరియు వేలాల గ్రామంలో గల టెంపుల్, తదితర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..... ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని, జాతర సమయం లో ట్రాఫిక్ సమస్య రాకుండా జాతరకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవుడి దర్శనం చేసుకుని వారు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని వేలాల గుట్టపైన మరియు వేలాల గ్రామంలో గల టెంపుల్ ను మరియు గోదావరి లో బాతింగ్ ప్రదేశాలను మరియు పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి పోలీస్ అధికారులకు డిసీపీ సూచించడం జరిగింది.డిసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## లెంకల సన్నియాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వంశీ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)**

బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు లెంకల సన్నీ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ

# బీజేపీ బీఆర్ఎస్ రెండూ ఒకటే

**పటేల్ రమేష్ రెడ్డి**

**నాణేనుకున్న బొమ్మా బొరుసు**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కాడి వదిలింది**

**బీజేపీ తో లోపాయికారి ఒప్పం దం**

**ఆదిలాబాద్ లో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రెస్ మీట్ లో ధ్వజం**

**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి**

**ఎమ్మెల్సీ అభ్యర్ధి నరేందర్ రెడ్డిని గెలిపించండి**

**పట్టభద్రులకు టూరిజం కార్పో రేషన్ చైర్మన్ విజ్ఞప్తి**



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ లు రెండూ ఒకటేనని, ఆ రెండు పార్టీలు నాణేనుకున్న బొమ్మా బొరుసు లాంటివని, తెలంగా ణ టూరిజం కార్పొరేషన్ చైర్మ న్ పటేల్ రమేష్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేప థ్యంలో శనివారం ఆదిలాబాద్ పర్యటన కు విచ్చిన ఆయన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లా డారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నిక లో బీఆర్ఎస్ పార్టీ కాడి వదిలేసిందని, కాంగ్రె స్ పార్టీని ఓడించేందుకు బీజేపీ తో లోపాయికారి ఒప్పందం కు దుర్చుకుందని దుయ్యబట్టారు. కాని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని తమ ప్రభుత్వంలోనే అభి వృద్ధి జరిగింది, జరుగుతుంద ని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అ భ్యర్ధి బైట్కూరి నరేందర్ రెడ్డికే తమ మొదటి ప్రాధాన్యతా ఓ టు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాని పట్టభద్రులను కో రారు. ఎవరూ చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమ లు చేస్తున్న రాష్ట్రం గా తెలం గాణ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలతో పాటు ఇ వ్వని అనేక పథకాలను అమ లుచేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటు కుంటోందన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప నైపోయిందన్నారు. ఊరికే హరి ష్ రావు కేటీఆర్ అనవసరంగా మంచి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పై లేని పోని ఆరోపణలు చే స్తూ బురదజల్లే ప్రయ త్నం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో ఎందుకు పోటీ చేయడం లే దో సమాధానం చెప్పాలన్నా రు. కేవలం బీజేపీకి మేలు చే సేందుకే పక్కకి తప్పుకున్నద న్నారు. బీజేపీది మత రాజకీయాలతో లబ్ధిపొందే ప్రయత్న మన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆదిలాబాద్ ప్రజ లకిచ్చిన ప్రధాని మోదీ హామీ లేమయ్యాయని ప్రశ్నించారు. ఉద్యోగాల హామీ కుటుంబానికి 10 లక్షలు ఎక్కడ అని ప్రశ్నించారు. సీసీఐ పునరుద్దరణ, ఎయిర్ పోర్ట్, టెక్స్ టైల్ కారి డార్, ఆర్మూర్ రైల్వేలైన్ లాంటి హామీల అమలు మరిచింద న్నారు. ఆదిలాబాద్ అభివృద్ధి జరుగుతుందని నమ్మి ఓట్లేసి గెలించిన ఎంపీ ఏం చేస్తున్నార ని ప్రశ్నించారు. మొన్న బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా తీ సుకురాలేదని విమర్శించారు. ఇదంతా మేధావులైన పట్టభ ద్రులు గమనించాలని, అభివృద్ధి చేస్తున్న పార్టీ అభ్యర్థి, ముప్పై ఏళ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ విద్యా సంస్థల ద్వారా సేవలందిస్తున్న విద్యావేత్త పూ ట్కూరి నరేందర్ రెడ్డి ని ఈ ఎ మ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించా లని కోరారు..అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడు తూ కాంగ్రెస్ ప్ర భుత్వం అధికా రం చేపట్టిన ఏడాది లోనే 54 వే ల ఉద్యోగాలను భర్తీ చేసి రికా ర్డు సృష్టించదని అన్నారు. 25 లక్షల మంది రైతులకు ఏకకా లంలో 21వేల కోట్ల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు.పదేళ్ల పాలనలో ఒక్క నోటిఫికేషన్ కాని గ్రూప్ పరీక్షలు కాని నిర్వ హించలేని అసమర్థ ప్రభుత్వం గా బిఆర్ఎస్ మిగిలిపోయింద న్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్య ర్థి నరేందర్ రెడ్డికే తమ మొద టి ప్రాధాన్యతా ఓటు వేసి గెలి పించాలని కోరారు. ఈ కార్య క్ర మం లో మాజీ ఎంపీ సోయం బాపూరావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, ఆత్రం సుగుణక్క, తలమడుగు తాజా మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మా జీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీ ర్ రంజాని, మాజీ జడ్పీటీసీలు కొంద గంగాధర్, బొల్లారం బా బన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు, ఐఎన్టియూసి జిల్లా అ ధ్యక్షులు మునిగేల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జిల్లా అధ్యక్షులు సెడ్మకి ఆనంద్ రా వు, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్, పద్మ శాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు బూర్ల శంకరయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్ర భాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి సతీష్, ఆవుల వెంక న్న, యెల్మెల్వార్ రామ్ కుమా ర్, తూర్పుటి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ కు ప్రతిష్టాత్మకం

**తెలంగాణ టూరిజం కార్పొరేష న్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**అషామాషీగా తీసుకోవద్దంటూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం**

**కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆ ఫీస్ లో జరిగిన సమీక్షాసమావేశంలో పలు సూచనలు**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి)**

ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆశా మాషిగా జరుగుతున్నవి కావ ని, ఎంతో ప్రతిష్టాత్మకమైనవని తెలంగాణ రాష్ట్ర టూరిజం కా ర్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక ల ప్రచారంలో భాగంగా ఆదిలా బాద్‌కు విచ్చేశారు. శనివారం పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం, ప్రజాసే వా భవన్‌లో జరిగిన సమీక్షా స మావేశానికి ఆయన ముఖ్య అ తిథిగా హాజరయ్యారు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవ లంభించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భం గా పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడు తూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 14 నెలల తర్వాత నా లుగు ఉమ్మడి జిల్లాలకు సం బంధించి పట్టభద్రుల తీర్పును చూడబోతున్నామన్నారు. అందుకే ఈ ఎన్నికకు అంత ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పరిపాలన పట్ల ఏ వి ధంగా ఉన్నారనే విషయం ఈ ఎన్నిక ద్వారా స్పష్టంగా తెలవ బోతుందని అన్నారు. ప్రజల అ భిమానాన్ని చూరగొన్నామా లేదా అనేది తెలిసిపోతుంద న్నారు. పదేండ్లలో కేటీఆర్, హరీష్‌రావు విధ్వంసం చేశార న్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ కుటుంబం లక్షల కోట్ల రూ పాయల దోపిడీ చేసిందంటూ ఘాటుగా వ్యాఖ్యనించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట విచ్చ లవిడిగా దోచుకున్నారని ధ్వజ మెత్తారు. అలాంటి వాళ్లు పొద్దు న లేచింది మొదలు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించి రాజకీయంగా పబ్బం గడుపుకోవాల ని చూస్తున్నారన్నారు. అటు బీజేపీ సైతం ప్రజల విశ్వసాన్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోం దని దుష్ప్రచారం చేస్తోందన్నా రు. దీన్ని తిప్పికొట్టాలంటే రా బోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాం గ్రెస్ సత్తా చాటాలని పిలుపుని చ్చారు. స్థానిక సంస్థల ఎన్నిక లపై ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు ప్రభావం తప్పకుండా ఉంటుం దని, పార్టీ శ్రేణులు కష్టపడి ప నిచేసి ఎమ్మెల్సీగా నరేందర్ రె డ్డిని గెలిపించుకోవాల్సిన అవ సరం ఉందని మాజీ ఎంపీ సో యం బాపురావు అన్నారు. దా దాపుగా ఈ ఎన్నికలు 42 ని యోజకవర్గాల్లో జరగబోతున్నా యన్నారు. బీజేపీ వాళ్లు గెలిస్తే గడబిడ చేసి స్థానిక సంస్థల్లో పాగా వేసే అవకాశముందన్నా రు. చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకుసాగాలని పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎలాగైనా ఎమ్మె ల్సీని గెలిపించుకోవాలని పిలు పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ ఏ ఎన్నిక అయినా ప్రతి ష్టాత్మకమేనని అన్నారు. కాంగ్రె స్ పార్టీ నిర్మాణం కోసం కష్టించి పనిచేసే కార్యకర్తలను తమ గుండెల్లో పెట్టుకుని చూసుకుం టామన్నారు. క్షేత్రస్థాయిలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు ఉండాలన్నారు. 12 వేల మం ది పట్టభద్రులపై ఫోకస్ చేసి కాంగ్రెస్ వైపు తిప్పుకుంటే రా బోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో విజయం సునాయాసం అ వుతుందన్నారు. అనంతరం ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అ ధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో మాజీ ఎంపీ సో యం బాపూరావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, తల మడుగు తాజా మాజీ జడ్పీ టీసీ గోక గణేష్ రెడ్డి, ఆత్రం సుగుణక్క,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మాజీ జడ్పీటీసీ లు కొండ గం గాధర్, బొల్లారం బాబన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్య దర్శి రంగినేని శాంతన్ రావు, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జిల్లా అధ్యక్షు లు సెడ్మకి ఆనంద్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్, పద్మశాలి సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర్ల శంకరయ్య, సిపిఐ జిల్లా కార్య దర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి,కౌన్సిలర్లు బండారి సతీష్, ఆవుల వెంకన్న, యెల్మెల్వార్ రామ్ కుమార్, తూర్పుటి భూ మన్న తదితరులు పాల్గొన్నా రు.



# రాత్రికి రాత్రే మాయమైన హెచ్చరిక బోర్డు

**– ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై అనుమానాలు**

**– వెనకుండి నడిపిస్తున్న అధికార, ప్రతిపక్ష నేతలు**



*ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22(చెన్నూరు)*

చెన్నూరు రాజకీయాలు ఎవరికీ అంతుపట్టడం లేదు. శనిగకుంట మత్తడి పేల్చివేత వ్యవహారానికి మళ్ళే విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు గానూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో పాటు ఆస్నాద్ గ్రామంలో విధు లు నిర్వహించే ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేతులు కలిపి ప్రజల ఊహలకు అందని రీతిలో వ్యూహాలు రచిస్తున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికార యంత్రాంగం, రాజకీ య నాయకుల వ్యూహాల్లో చిక్కుకుని మౌనంగా నిలిచిన పరిస్థితి తలెత్తింది. పట్టణ శివారులోని సర్వే నెం 863లో విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిలో రెండు రోజుల క్రితం చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ ప్రభుత్వ స్థలంగా గుర్తిం చి హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేయ గా, రాత్రికిరాత్రే కొందరు వ్యక్తులు మాయం చేయడం స్థానికంగా దుమా రం లేపగా, తహసీల్దార్ మల్లిఖార్జున్ చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అధికారికంగా ప్రభుత్వ భూ మిగా గుర్తించి హెచ్చరికా బోర్డు ఏ ర్పాటు చేసినప్పటికీ, వారి హెచ్చరికను లెక్కచేయకుండా బోర్డు మాయం చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మృధు స్వభావి అయిన కారణంగానే అక్రమార్కులు ఇలాంటి ఆగడాలకు పాల్పడుతున్నారని, ఆయన పక్కనే ఉంటూ, పలువురు బీఆర్ఎస్ అక్రమార్కులకు సహకరిస్తూ, ఎమ్మెల్యేకి తలవంపులు తీసుకువచ్చే కుట్ర పన్నుతున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు

**ఆక్రమణకు ఎనభై లక్షల డీల్..?**

ఆక్రమణకు ప్రయత్నిస్తున్నది ప్రభుత్వ స్థలం కాగా, పట్టణానికి చెందిన ఓ దళితుడి పేరున ఒప్పంద పత్రాలు రాసుకొని, అక్రమార్కులు ఏకంగా ఎనభై లక్షలకు డీల్ కుదుర్చుకున్నట్లు స్థానికంగా చర్చనీయం అవుతుంది. అక్రమార్కులతో చేతులు కలిపి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సైతం ఇలాంటి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటని, ఇప్పటికైనా తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల దర్యాప్తు ఎటువైపుకి మళ్లనుందో అని, నిజమైన దోషులు పట్టుబడతారా లేక అధికారపార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులను తప్పించెందుకు కుట్ర పన్నుతారా అని, రాజకీయ ఒత్తిళ్ళతో కేసు పక్కదారి పడుతుందేమోనని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి, విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే కుట్ర పన్నుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించి, అట్టి స్థలాన్ని రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# బీసీల జోలికి వస్తే సహించేది లేదు

**– సకినాల శంకర్**

*మందమర్రి , ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి ):*



మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం బీసీ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పోల్ శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్ ల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సకినాల శంకర్ మాట్లాడుతూ ఇటీవల పట్టణానికి చెందిన పైడిమల్ల నర్సింగ్ బీసీలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ చప్పని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని వాటికి పూర్తి బాధ్యత పైడిమల్ల నర్సింగ్ వహించాల్సి వస్తుందని అన్నారు. అసలు ఏ పార్టీలో ఉండి ఏం మాట్లాడుతున్నాడో ఎందుకు విమర్శలు చేస్తున్నాడో తెలియకుండా ఉంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కులగణానకి అనుకూలంగా మాట్లాడిన నేపథ్యంలో ముఖ్యమంత్రినే కాదని బీసీల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఇలాంటి వాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.మాల సంఘంలో ఎవరికి ఏం పదవీ ఉందో వారిలో వారికే తెలియకుండా ఆ సంఘం పరిస్థితి ఉందని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలన్నీ కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన సమయంలో ఇలాంటి వాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. బే షరతుగా క్షమాపణ చెప్పి తీరాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామస్వామి శేఖర్,బేరా వేణు, దేవరపల్లి ప్రభాకర్, పోల్ సంపత్, మునిసెట్టి సత్యనారాయణ, మాడకుండా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణానికి బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించండి

**జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యల ఏమాజి**

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)*





బలమైన దేశ నిర్మాణానికి నరేంద్రమోడీ నాయకత్వాన్ని సుస్థిరం చేయడానికి రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఓటర్లకు పిలుపు ఇచ్చారు. దేశహితం కోసం గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. యావత్ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి గెలుస్తుందని , ఇటీవలి ఢిల్లీలో కూడా గెలుపొంది అధికారం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీని గెలిపిస్తేనే నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి అవకాశం ఉంటుంది అని కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు కాగజ్ నగర్ పట్టణంలో బాలాజీనగర్, నౌగాం బస్తీ, విద్యానగర్ కాలనీల్లో ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు శివ కుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలవడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ వీరభద్ర చారి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, రమేష్, ప్రణయ్, శరణ్య, దెబ్బట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# హాస్టల్ ప్రాంగణాల్లో ఐస్ క్రీమ్యాల విక్రయాలతో అనారోగ్య సమస్యలు




*కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి*

కొమురం భీం జిల్లా కేంద్రంలో గల గురుకుల పాఠశాల విద్యార్థులకు అనుమతులు లేని ఐస్ క్రీమ్ లా విక్రయాలతో అనారోగ్య సమస్యలు ఇందుకు సంబంధించిన అధికారుల పట్టించుకోకపోవడంతో పొంచి ఉన్న ప్రమాదం అనుమతులు లేని ఐస్క్రీమ్ల విక్రియాలపై చర్యలు చేపట్టి హాస్టల్ ప్రాంగణాల్లో ఐస్ క్రీమ్ లు అమ్మకాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలించిన విద్యాలయాల్లో అనుమతులు లేని ఐస్ క్రీమ్ పిల్లలు వాటిని కొనుగోలు చేయకుండా ఉపాధ్యాయులు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది జిల్లాలో గల కొన్ని గురుకులాల్లో ఉపాధ్యాయుల తీరే వేరు విధి నిర్లక్ష్యతో విద్యా బోధన అందక విద్యార్థులు నష్టపోతున్న వైనం ఉపాధ్యాయులు హాస్టల్ విద్యార్థులకు విద్యాబోధన అందించకుండా వారి వ్యక్తిగత సెలవులపై వెళ్తూ ఉన్నతాధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు ఇట్టి ఉపాధ్యాయులపై చర్యలు చేపడుతూ వీరికి వ్యక్తిగత సెలవులపై వెళ్లినా కూడా ఉపాధ్యాయుల హాజరు పట్టికలో మాత్రం హాజరు వేస్తూ నెలవారి జీతభత్యాలలో కొంత పై అధికారులకు అందిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన వైనం ఇట్టి ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు చేపట్టి సకాలంలో విద్యార్థులకు విద్య అందే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా సన్నీ యాదవ్ జన్మదిన వేడుకలు





*బెల్లంపల్లి, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)*

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లెంకల సన్నీ యాదవ్ జన్మదిన వేడుకలుబెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కేక్ తినిపించిజన్మదిన శుభాకాంక్షలుతెలియజేసినారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమునిమంద రమేష్,ధావ రమేష్,నాతరి స్వామి,బండి ప్రభాకర్ యాదవ్,కుంభాల రాజేష్,పీక లక్ష్మణ్, జమ్మికుంట విజయ్,పోచంపల్లి హరీష్,ఏల్పుల రోహిత్,ఖదీర్ బాయ్,చుంచుల వెంకటేష్,రంజిత్, ఈశ్వర్,ఎలుక ఆకాష్,దూడపాక బలరాం,తదితరులు పాల్గొన్నారు.